వాడవాడలా సద్దుల బతుకమ్మ వేడుకలు

సద్దుల బతుకమ్మ వేడుకలను హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలు తెచ్చి అందంగా బతుమ్మలను పేర్చి, సాయంత్రం బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. అంతకముందు బతుకమ్మలను ఒక చోట చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– సాక్షి,నెట్‌వర్క్


కోదాడ : బాలుర పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కోదాడ : బాలుర పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి


హుజూర్‌నగర్‌లో..


గరిడేపల్లి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మఠంపల్లి : శివాలయంలో బతుకమ్మలతో ఆర్యవైశ్య మహిళలు


నేరేడుచర్ల : విజయదుర్గ ఆలయంలో


మేళ్లచెరువు : మైహోం సిమెంట్ పరిశ్రమలో..


నడిగూడెం : వడ్డెర కాలనీలో..


చిలుకూరులో..



మోతె : మండల కేంద్రంలో..


అనంతగిరి : అమీనాబాద్‌లో..

క్లుప్తంగా

లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ పూర్తి


తహసీల్దార్‌ను కలిసి సత్కరిస్తున్న లైసెన్స్ సర్వేయర్లు

మునగాల : జిల్లా వ్యాప్తంగా సర్వేయర్ల కొరత ఉండడంతో ప్రభుత్వం పలువురు నిరుద్యోగులను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇచ్చే కార్యక్రమం చేపట్టింది. దీనిలో భాగంగా మండలంలో ఇటీవల 10మంది శిక్షణ పూర్తిచేసుకున్నారు. సోమవారం వారు మండల కేంద్రంలోని తహసీల్దార్ సరిత, మండల సర్వేయర్ సరితను మర్యాద పూర్వకంగా కలసి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా లైసెన్స్ పొందిన సర్వేయర్లు రచ్చ అరుణ, సొంపంగు సాయితేజ, ఈట ప్రశాంత్, మైనారపు గోపినాథ్‌రెడ్డి, దావు నరేష్, సీలారపు శ్రీశైలం, బుర్రి రాజేష్, తంగెళ్ల రాజేష్, బాదె అక్షయ్, నెమ్మాది వంశీ పాల్గొన్నారు.

జానకీనగర్‌లో చెత్త తొలగింపు


వీధుల్లో ఉన్న చెత్తను తొలగించడంతో శుభ్రంగా ఉన్న వీధులు

చిలుకూరు: మండలంలోని జానకీనగర్ గ్రామంలో వీధులు మొత్తం చెత్త మయంగా మారాయని, చెత్తను తొలగించమని అంటే ట్రాక్టర్ డిజీల్‌కు డబ్బులు లేవని అంటున్నారని సోమవారం 'సాక్షి'లో ట్రాక్టర్ పంపిస్తాం. 'డీజిల్ పోసుకోండి' అనే శీర్షికతో వచ్చిన కథనానికి మండల ఎంపీఓ ముక్కపాటి నరసింహారావు, గ్రామ కార్యదర్శి రజిత స్పందించారు. వీధుల్లో ఉన్న చెత్తను తొలగించారు. చెట్లను నరికి వీధుల్లో వేయవద్దునని గ్రామస్తులకు సూచించారు. ఇంట్లో పెంచుకున్న చెట్లను నరికి వీధుల్లో వేయకూడని, అ చెట్ల కొమ్మలను ఇంటి వారే స్వయంగా భయట వేసుకోవాలని సూచించారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసరావు


నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎన్నికల అధికారి

కోదాడరూరల్ : కోదాడ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానిక పబ్లిక్ ఆడిటోరియంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శిగా వరప్రసాద్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా టి.వీరబాబు, అసోసియేట్ అధ్యక్షుడిగా వి.జానయ్య, ఉపాధ్యక్షుడిగా యాజ్‌దాని, భ్రమరాంబ, జాయింట్ సెక్రటరీగా భూపాల్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా హాజీనాయక్, జిల్లా కౌన్సిలర్‌లుగా డి.వెంకట్ రెడ్డి, శంబయ్య, తిరపతమ్మ, పబ్లిసిటీ సెక్రటరీగా భిక్షంలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి వ్యవహరించి ఎన్నికల అనంతరం నూతన కమిటీతో ప్రమాణా స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతరామయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు


సామూహిక జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న పెన్షనర్లు

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని పెన్షనర్ల భవనంలో సోమవారం ఈ నెలలో జన్మించిన పెన్షనర్లకు సామూహిక జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్లు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్‌సీ అమలు చేయాలని, పెన్షనర్లకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్‌లను వెంటనే అందించాలన్నారు. ఈ నెలలో జన్మించిన జి,. సుభాష్‌చంద్రబోస్, వెంకటేశ్వర్లు, కోటేశ్వర్‌రావు, జిన్నారెడ్డి, వీరారెడ్డి, రామస్వామిలను శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జ్ఞాపికలను అందించారు. అధ్యక్షులు ఉప్పల లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోతుగంటి సత్యనారాయణ, కోశాధికారి బండి బుద్ధారెడ్డి, బోడ్డుపల్లి సుందరయ్య, యడవల్లి బుచ్చిరెడ్డి, బండారి కృష్ణయ్య, జయ సుందర్‌రావు, దేవ భిక్షం, లక్ష్మీకాంతమ్మ, లింగమ్మ, వీరభ్రదరావు తదితరులున్నారు.

చాకిరాల యువతికి గ్రూపు-2 ఉద్యోగం


వినీల

నడిగూడెం : మండల పరిధిలోని చాకిరాలకు చెందిన బొగలగాని వెంకటేశ్వరు, విజయలక్ష్మిల కూతురు బొగలగాని వినీల గ్రూప్ -2 ఉద్యోగానికి ఎంపికైంది. ఇటీవల విడదలు ఫలితాల్లో 388వ ర్యాంకు సాధించి జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్‌ఓ)గా ఎంపికైంది. ప్రస్తుతం వినీల హైదరాబాద్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తుంది. ఆమె ఎంపికపై సోమవారం గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

యూట్యూబ్ ద్వారా చదివి గ్రూప్ -2 ఉద్యోగానికి ఎంపిక


రేడపంగ రాంబాబు

గరిడేపల్లి : మండల పరిధిలోని పోనుగోడు గ్రామానికి చెందిన రేడపంగ రాంబాబు గ్రూప్-2లో 1294వ ర్యాంకు సాధించి ఏఎస్‌ఓగా ఉద్యోగం సాధించాడు. ఎలాంటి కోచింగ్ లేకుండా కేవలం ఇంటి వద్ద యూట్యూబ్‌లో వీడియోల ద్వారా ప్రిపేర్ అవుతూ గ్రూప్ -2 ఉద్యోగం సాధించాడు. ఒకటి నుంచి 10వ తరగతి పోనుగోడులోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ సూర్యాపేట, డిగ్రీ మిర్యాలగూడలో విద్యనభ్యసించాడు. పేద కుటుంబానికి చెందిన రాంబాబుకు గ్రూప్-2 ఉగ్యోగం రావడంపై గ్రామస్తులు స్నేహితులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

బీసీ మహిళలు రాజకీయంగా ఎదగాలి

మేళ్లచెరువు : బీసీ మహిళలు రాజకీయంగా ఎదగాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్ అన్నారు. ఆయన సోమవారం మండలకేంద్రంలోని నిర్వహించిన ఆసంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీసీ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. బీసీలు రాజకీయంగా ఎదుగుదలకు త్వరలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో బీసీ రాజకీయంగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మహిళా అధ్యక్షురాలు నవ్య, లక్ష్మీ, కామేశ్వరమ్మ, శివ, వీరకుమారి, అన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సహకారంతోనే సంఘాల అభివృద్ధి


మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి

కోదాడరూరల్ : రైతుల సహకారంతోనే పీఏసీఎస్‌ల అభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను అందజేయడంలో జిల్లాలో కోదాడ అగ్రస్థానంలో ఉందన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి మరింత తోడ్పాటును అందించాలని కోరారు. సంఘ సభ్యులు మృతిచెందితే తక్షణ సాయం కింద రూ.వేలను అందజేశారు. బాలాజీనగర్, శ్రీరంగాపురంలో ఎరువు స్టాక్ పాయింట్‌ను నిర్మించేందుకు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేష్ కుమార్, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, డైరెక్టర్‌లు శెట్టిశ్రీనివాస్, ప్రభాకర్ రావు, రమాదేవి, పార్వతి, గోబ్రానాయక్, శ్రీరామ్ వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, రైతులు ఉన్నారు.

కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టుకు తృతీయ స్థానం


తృతీయ స్థానం నిలిచిన జిల్లా బాలుర కబడ్డీ జట్టు

కోదాడ : రాష్ట్రస్థాయి 35వ సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించినట్లు కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లం ప్రభాకర్‌రెడ్డి, నామ నరసింహారావులు తెలిపారు. ఈ నెల 25 నుంచి 29 వరకు నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం 33జట్లు పోటీపడ్డాయి. ఈ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభను చూపి తృతీమస్థానం సాధించారలని వారు తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడకారులను జిల్లా అసోసియేషన్ బాధ్యులతో పాటు పీడీలు అభినందించారు.

బతుకమ్మ విగ్రహం ఏర్పాటు

గరిడేపల్లి : మండల పరిధిలోని పోనుగోడు గ్రామంలో జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ విగ్రహాడి ఇటీవల ఏర్పాటు చేశారు. స్థానిక చెరువు వద్ద ఈ విగ్రహాన్ని నెలకొల్పారు. బతుకమ్మలను పూజల అనంతరం గ్రామంలోని ఈ చెరువులో వదులుతారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5లక్షల వ్యయంతో బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. చెరువులో బతుకమ్మని వదిలి వేసేందుకు వచ్చే మహిళలందరికీ బతుకమ్మని ఎత్తుకొని నిలబడి ఉన్న ఈ విగ్రహం ఆకట్టుకునే విధంగా ఉంది. బతుకమ్మను నీటిలో వదిలి వేసేందుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెరువు వద్ద మెట్లకు ఇరువైపులా సైడ్ వాల్స్‌ని కూడా మహిళలు పట్టుకునేందుకు ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం ఏర్పాటు చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


పోనుగోడులో నెలకొల్పిన బతుకమ్మ విగ్రహం

ముగిసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

గరిడేపల్లి : మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు సోమవారం రసవత్తరంగా సాగాయి. ఈ పోటీల్లో పలు గ్రామాల నుంచి వచ్చిన జట్లు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో ప్రథమ బహుమతి రూ.25,016 ఆలగడప, ద్వితీయ బహుమతి రూ. 20, 016లు చీదెళ్ల, తృతీయ రూ. 15, 016లు బేతవోలు, చతుర్థ బహుమతి రూ. 10,016లు వెలిదండ జట్లు గెలుపొందగా ఆయా జట్లకు బహుమతులు అందజేశారు.

వీసం రాములుకు గుర్రం జాషువా పురస్కారం

హుజూర్‌నగర్ : మండలంలోని గోవిందపురానికి చెందిన వీసం రాములుకు గుర్రం జాషువా పురస్కారానికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో ఇటీవల నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో భాగంగా తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, సినీ సంగీత విభావరిలో పాటల పోటీల్లో ఈ అవార్డు లభించినట్లు తెలిపారు. అవార్డుతో పాటు ఆయనను శాలువా పూలమాల ప్రశంస పత్రంతో సన్మానించినట్లు చెప్పారు.

విద్యార్థినికి నగదు ప్రోత్సాహక బహుమతి


హుజూర్‌నగర్ : మౌనికకు నగదు అందజేస్తున్న తండ్రి స్నేహితులు

హుజూర్‌నగర్ : బాసర ఐఐఐటీలో సీటు సాధించిన పట్టణానికి చెందిన ఐల నాగరాజు కూతురు మౌనికకు నాగరాజు స్నేహితులు రూ 10వేల నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు.ప్రతి సారి మాదిరిగానే ఈసారికూడా ఎన్నెస్పీ క్యాంప్ స్కూల్ పదో తరగతి పూర్వ విద్యార్థులు దసరా సెలవుల్లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. అనంతరం వారంతా కలిసి మిత్రుడి కూతురు మౌనికకు ప్రోత్సాహకంగా అందించారు. కార్యక్రమంలో సులువ శ్రీను, త్రిపురం రమేష్ రెడ్డి, రామిశెట్టి శ్రీనివాస్, ఏషాల రవికుమార్, బింగి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు సన్మానం

నడిగూడెం : మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక స్త్రీల మైత్రి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ ఆర్.రవీందర్ బైబిల్ సందేశాన్ని బోధించారు. పలువురు ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి. అనంతరం పలువురు వృద్ధులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టేట్ సెక్రటరీ బూరుగడ్డ థామస్, కర్నాకర్, సుదీప్, సుధ, సృజన్, శ్యామల, లక్కి, విజయ, చారి, రత్న కుమారి, అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

మునగాల : ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి సోమవారం షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని, ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్ నియమ, నిబంధనలు పాటించాలని ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ అన్నారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో ఉన్న పలు రాజకీయపార్టీల ఫ్లెక్సీల తొలగింపు, పార్టీలకు సంబంధించిన స్థూపాలకు ముసుగులు వేయడం లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. నేటి నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించేంత వరకు ఈ కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి నరేష్, ఆయా గ్రామాలకు సంబంధించిన కార్యదర్శులు పాల్గొన్నారు.


మునగాల : నేలమర్రిలో వైఎస్సార్ విగ్రహానికి ముసుగు వేస్తున్న పంచాయతీ సిబ్బంది

చిలుకూరు: ఎన్నికల కోడ్ రావడంతో గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గ్రామ కార్యదర్శులు గ్రామ పంచాయతీ సిబ్బందితో తొలగించారు.

వెంకట్‌గౌడ్ జీవితం ఆదర్శనీయం


వెంకట్‌గౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

మునగాల : మండలంలోని కలకోవ గ్రామానికి చెందిన బహుజన విప్లవ రచయిత కొంపెల్లి వెంకట్ గౌడ్ జీవితం ఆదర్శనీయమని గ్రామానికి చెందిన మాజీ ఐఏఎస్ అధికారి బుర్రి రామయ్య అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వెంకట్ గౌడ్ చిత్రపటం వద్ద ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రచనలతో యావత్ తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేసి ఇటు అణగారిన వర్గాల అభ్యుదయాన్ని కాంక్షించారు. గ్రామానికి చెందిన మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ షేక్ హబీబ్ మాట్లాడారు. సామాజిక తెలంగాణే లక్ష్యంగా తీసుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త అయిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆదర్శాలకు ఆకర్షితుడైన వెంకట్ గౌడ్ ఆయన జీవితచరిత్రను ×వొడువోని ముచ్చట×అనే చక్కటి గ్రంథాన్ని మలిచి యావత్ తెలంగాణ సాహిత్య ప్రియుల మన్ననలను పొందాడని కొనియాడారు. బహుజన విప్లవ రచయిత కొంపెల్లి వెంకట్‌గౌడ్‌కు ప్రభుత్వం గౌరవ గుర్తింపు ఇవ్వాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో మండవ సర్పంచ్ మండవ సత్యనారాయణ, అధ్యాపకుడు పనస ఆదినారాయణ,వెంకట్‌గౌడ్ సభ్యులు కొంపెల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ దేవిగా అమ్మవారు


గరిడేపల్లి : సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు


నేరేడుచర్ల : శివాలయంలో..


మేళ్లచెరువులో..


నడిగూడెం : యాదవ్‌నగర్‌లో అన్నదానం చేస్తున్న మహాకాళి యూత్ సభ్యులు


నడిగూడెం : పూజల్లో పాల్గొన్న భక్తులు


గరిడేపల్లి : ఎస్‌ఐ చలికంటి నరేష్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు